# యాదగిరీశుడికి నిత్యారాధనలు



యాదగిరిగుట్టలో స్వామి, అమ్మవార్ల జోడు సేవ నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబర్16 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో స్వామి, అమ్మవార్లకు నిత్యారాధనలు శాస్త్రోక్తంగా జరిగాయి. గురువారం తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో లక్ష్మీనరసింహులు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్ర నామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అనంతరం స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా ముస్తాబు చేసి గజవాహనంపై వేంచేపు చేసి వెలుపలి ప్రాకార మండపంలో ఊరేగించారు. స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా సాగింది. సుమారు గంటన్నరకు పైగా కల్యాణతంతును జరిపారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు కల్యాణతంతును వీక్షించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా సువర్ణ పుష్పార్చనలు జరిపించారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు నిర్వహించారు. రాత్రి స్వామివారికి తిరువరాధన చేపట్టి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో భక్తులు వ్రత పూజలు ఆచరించారు. తెల్లవారుజామున మహిళలు దీపారాధనలో అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు జరిపారు. మణవాళ మహామునుల తిరు నక్షత్రోత్సవం వైభవంగా జరిగింది. మూడో రోజులో భాగంగా ఉదయం స్వామివారికి తిరువాయి మూడి అనుసంధానం చేపట్టారు. సాయంత్రం మణవాళ మహామునుల పురప్పాట్ సేవ చేపట్టి తిరునక్షత్రోత్సవాలకు ముగింపు పలికారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.17,99,675 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ గీత, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి తెలిపారు.

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

- బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నారెగూడెంలో పలు కాంగ్రెస్ కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక



రామన్నపేట : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, నవంబర్ 16 : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందనుందని బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని నారెగూడేనికి చెందిన 50 కాంగ్రెస్ కుటుంబాలు గురువారం కట్టంగూర్‌లో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని పేర్కొన్నారు. అమలు కాని హామీలతో రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతుందని, ప్రజలు వారిని నమ్మొద్దని సూచించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ ఏరు యల్లయ్య, కట్ట నగేశ్, దుప్పెల్లి యాదయ్య, కమాల్, సయ్యద్, బడేసాబ్, షరీఫ్, హుస్సేన్, అఫ్జల్, జ్యోతి, లక్ష్మయ్య ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, సర్పంచ్ కురిమిల్ల పూలమ్మ, ఉప సర్పంచ్ ఎర్రమాద నర్సిరెడ్డి, కుమిల్ల మల్లేశ్ పాల్గొన్నారు.

### బోగారం నుంచి 30 మంది చేరిక..

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు 30 మంది సర్పంచ్ అంతటి పద్మారమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమారమేశ్, ఉప సర్పంచ్ జెల్ల శ్రీనివాస్, సత్తయ్య, శ్రీనివాస్, మల్లేశం, నరేశ్ పాల్గొన్నారు.

# రైతులను బిచ్చగాళ్లతో పోల్చిన కాంగ్రెస్‌ను ఓడించాలి

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక



యాదగిరిగుట్టలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, నవంబర్16 : రైతులను బిచ్చగాళ్లతో పోల్చిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో బొమ్మలరామారం మండలం రంగాపురం, మర్యాల, యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లికి చెందిన గంగపుత్ర సంఘం నుంచి, ఆలేరు మండలం కొలనుపాకకు చెందిన కాంగ్రెస్ నాయకులు కలిపి మొత్తం 600 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చీకటి రోజులు రావడం ఖాయమన్నారు. ఒక్కప్పుడు మంచినీళ్ల కోసం మహిళలు బిందెలు పట్టుకుని రోడ్లపైకి వచ్చిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ పథకం కింద స్వచ్ఛమైన మంచినీళ్లు అందజేసి వారికి అండగా నిలిచారన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల అమలుతోపాటు తాజాగా విడుదల చేసిన మ్యానిఫెస్టోతో బీఆర్ఎస్ బలం రోజురోజుకూ పెరుగుతుందన్నారు. వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ వివిధ మండలాల అధ్యక్షులు వెంకటయ్య, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, సర్పంచులు, గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.



దేవోజీనాయక్‌తండాలో యువతకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ ఆలేరు అభ్యర్థి, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

# బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

- బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- దేవోజీనాయక్‌తండా, గొల్లగూడెంవాసులు బీఆర్ఎస్‌లో చేరిక

తుర్కపల్లి, నవంబర్16 : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని దేవోజీనాయక్‌తండాలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తండాకు చెందిన ధీరావత్ బూర్యా, రాంజీ, రవి, సంతోశ్, గోవింద్‌తోపాటు గొల్లగూడెం గ్రామానికి చెందిన బబ్బూరి ఓంకార్‌గౌడ్, దేశపాండ్య మహేశ్‌తోపాటు 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్‌తో సమగ్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు.



భూదాన్‌పోచంపల్లి : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

# కాంగ్రెస్‌తో ఘోస.. బీఆర్ఎస్సే భరోసా

- భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- వంకమామిడికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

భూదాన్‌పోచంపల్లి నవంబర్ 16 : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి సబ్బండ వర్గాల నుంచి విశేష స్పందన వస్తుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 20 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వైపు దేశమంతా చూస్తుందన్నారు. కాంగ్రెస్‌తో ప్రజలకు ఘోస అని, బీఆర్ఎస్సే భరోసా అని స్పష్టం చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మూడో వార్డు సభ్యురాలు బొడిగె జంగమ్మామల్లేశ్, నాయకులు గోరుగంటి దశరథ, దేవరకొండ నాగేశ్, వీరమల్ల రామచంద్రం, గుర్రం నర్సింహ, పాలెం వెంకటేశం, వడ్డేపల్లి సత్తయ్య, చెక్క సుగుణమ్మ, వడ్డేపల్లి లింగస్వామి, వడ్డేపల్లి అశోక్, గుర్రం వెంకటేశ్, చెక్క యాదగిరి, సుంకరి నర్సింహ, ఉడుతల రాములు, యాదగిరి ఉన్నారు. సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షురాలు బత్తుల మాధవీశ్రీశైలంగౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగె మల్లయ్య, ఉపాధ్యక్షుడు వనం లింగస్వామి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు బొమ్మగోని పరమేశ్, వార్డు సభ్యుడు సుర్వి శివకుమార్, యూత్ అధ్యక్షుడు బొమ్మగోని శివ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

# బీఆర్ఎస్‌లో చేరికలతో ప్రతిపక్షాలకు చెమటలు

- బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల
- జైకేసారం సీపీఎం వార్డు సభ్యులు బీఆర్ఎస్‌లో చేరిక

చౌటుప్పల్ రూరల్, నవంబర్16 : ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసల వెల్లువతో ప్రతిపక్షాలకు ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయని బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామానికి చెందిన సీపీఎం వార్డు సభ్యులు పల్లె శ్రీకాంత్, ఎడ్ల ముకేశ్, కాంగ్రెస్, సీపీఎంకు చెందిన నాయకులు కందర్ల కార్తీక్, మల్లేశ్, మున్నా రవితేజ, కంచర్ల నరేశ్, రాజు, వనం మదన్, శివప్రసాద్ తదితరులు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో జరిగిన అభివృద్ధే ఎజెండాగా గులాబీ దండు కదులుతుందని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజలు బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, గ్రామ సర్పంచ్ కోర్పురి సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు దొడ్డి లింగస్వామి, వార్డు సభ్యులు నీల శేఖర్, నీల అలివేలు, నాయకులు దొడ్డి శ్రీశైలం, సమ్మిడి జనార్దన్‌రెడ్డి, దొడ్డి మల్లేశ్ పాల్గొన్నారు.